# తిరిగొచ్చిన వసంతం

డి. విజయలక్ష్మీ నరసింగరావు



ఆ రోజు ఆనంద్‌కు ఎంతో ఆనందంగా వుంది. తను కొన్న షేర్స్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కోట్లలో లాభం వచ్చింది. కట్టు తెగిన గోదారిలా అతని మనసు సంతోషంతో ఉప్పొంగిపోతోంది. ఇంటికి వెళ్ళి భార్య శ్రావ్యతో ఈ సంతోషాన్ని పంచుకోవాలనిపించింది. వెంటనే కారులో వచ్చి కూర్చుని ఇంటికి పొమ్మన్నాడు. డ్రైవరు కారును ఇంటి దారి పట్టించాడు.

శ్రావ్యా...శ్రావ్యా సంతోషంతో పిలుస్తూ వెళ్లి భార్యను సుడిగాలిలా చుట్టేశాడు. ఆ సుడిగాలి తాకిడికి తట్టుకోలేక చిగురుటాకులా వణుకుతూ "అబ్బా ఆపండీ!" అంటూ అరిచింది. భార్యను వదిలి "డార్లింగ్ నీకీ విషయం తెలుసా? ఈ రోజు మనకు కోట్లు లాభం వచ్చింది. నీకేమి కావాలో చెప్పేసై! క్షణాల్లో తెచ్చిస్తాను" తొందరపెట్టాడు ఆనంద్. "అలాగా!" అంది ఓ మాదిరిగా.

మ్రాన్పడిపోయాడు ఆనంద్. లాభాలు వచ్చాయంటే ఎగిరి గంతేసి ఏవేవో కోరికలు కోరతారు అంటూ ఫ్రెండ్స్ వాళ్ల భార్యల గురించి చెప్తుంటారు. కానీ ఎప్పుడు ఏమైనా కావాలా అనడిగితే ఈ విధంగా ఓ మాదిరిగా నిర్లిప్తంగా నవ్వుతుంది శ్రావ్య. మనస్ఫూర్తిగా నవ్వగా ఈ మధ్యకాలంలో ఏనాడూ తను చూడలేదు. ఆమె ముఖంలో నిజమైన సంతోషం చూడక చాలా రోజులైంది. అతనికి క్రొత్తగా పెళ్ళయిన రోజులు గుర్తొచ్చాయి. తను ఓ ప్రైవేటు స్కూల్లో టీచరుగా పని చేసేవాడు. శ్రావ్య చెల్లెల్ని స్కూల్లో దింపడానికి రోజూ వచ్చేది. ఆ విధంగా పరిచయమైన వారి స్నేహం ప్రేమగా మారింది. పెద్దలు ఒప్పుకోకపోవడంతో వారిని ఎదిరించి పెళ్ళి చేసుకుని ఊరు విడిచి వచ్చేశారు. ఉద్యోగం వదిలి రావడంతో డబ్బుకు చాలా ఇబ్బంది ఏర్పడి ఒక్క పూట తిని ఒక్క పూట ఉపవాసం పడుకునేవారు. అయినా ఆ రోజుల్లో ఎంతో హాయిగా నవ్వేది. పేదరికాన్ని కూడా సంతోషంగా స్వీకరించి ఎప్పుడు చూసినా నవ్వుతూ, తుళ్లుతూ ఉత్సాహంగా ఉండేది. ఆ నవ్వే తన విజయానికి తొలి మెట్టు. అన్ని విషయాల్లో బాధపడే తనకు ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నూరిపోసి తనింతటి వాణ్ణి కావడానికి పరోక్షంగా తనే కారణం. అటువంటి మంచి మనసు కలిగిన శ్రావ్య కొంత కాలం నుంచి ఈ విధంగా ఎందుకు మారిపోయిందో అతనికి అర్థం కావడం లేదు.

"ఏమండీ!" శ్రావ్య పిలుపుకు ఆలోచనల నుంచి తేరుకున్నాడు ఆనంద్. మనసుకు నచ్చిన మనోహరికి ఏదైనా కొనివ్వాలని "చెప్పవేం శ్రావ్యా! నీకేం కావాలి?" రెట్టించి అడిగాడు.

"నాకేమి తక్కువా! అడగకుండానే వరాలిచ్చే

దేవుడిలాంటి శ్రీవారు మీరుండగా" అంది నవ్వడానికి ప్రయత్నిస్తూ.

"అలాగా! అయితే ఈ దేవిగారికి వరాలిస్తున్నాను. పుచ్చుకోండి. ఓ ఫిఫ్టీ డేస్ సింగపూర్ వెళదాం. టిక్కెట్లు బుక్ చేయనా?" దేవుడి ముందు భక్తుడిలా చేతులు కట్టుకొని అడిగాడు.

"నిజమే అంటున్నారా?" అంది ఉత్సాహంగా.


చిన్న పిల్లలు ఐస్‌క్రీం కావాలని మారాం చేసినపుడు కొనిపెడితే సంతోషంతో ఎలా పొంగిపోతారో అదే విధంగా శ్రావ్య మొహంలో కూడా అమాయకత్వంతో కూడిన సంతోషం కనిపించేసరికి చూడముచ్చటగా అనిపించింది ఆనంద్‌కు. ఎంత కాలానికి శ్రావ్య మొహంలో నవ్వును చూశాడు. ఆ నవ్వు ముఖాన్ని ఓ క్షణం పాటు అపురూపంగా చూసుకొని తనను తాను మర్చిపోయి శ్రావ్యను గుండెకు హత్తుకొని ఓ ముద్దు పెట్టుకున్నాడు.

గువ్వలా అతని కౌగిట్లో ఒదిగిపోయింది శ్రావ్య. పోయిందనుకున్న వస్తువు దొరికినప్పుడు కలిగే ఆనందానుభూతి అతని ప్రతి కదలికలోను స్పష్టంగా కనిపించింది శ్రావ్యకు. దాదాపు ఆమె పరిస్థితి కూడా ఆ విధంగానే వుండి ఇంకా గట్టిగా పట్టుకుంది అతన్ని. ఈసారి పిల్లల్ని , శ్రావ్యను తీసుకొని సింగపూర్ వెళ్ళి రావాలీ అని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

శ్రావ్యకు చాలా సంతోషంగా ఉంది. తనను మరచి డబ్బు, డబ్బు అంటూ దాని వెంబడి పరుగులు తీస్తున్న అతన్ని ఆపడానికి ప్రయత్నించి సాధ్యం కాకపోవడంతో అలిసిపోయిన ఆమె మనసుకు ఎంతో ఊరటగా అనిపించింది. ఎన్నో రోజులుగా స్పందన అనేది లేకుండా జీవితమే యాంత్రికంగా మారిపోయిన ఆమె మనసు, తీగ తెగిన వీణలా మూగపోయిన ఆమె మనసు రెక్కలొచ్చిన పక్షిలా ఆకాశంలో విహారం చేసింది. పురి విప్పిన నెమలిలా నాట్యం చేసింది. గతం కళ్ల ముందు దోబూచులాడింది. ఎన్నో ఆర్థిక బాధలను అనుభవించిన ఆనాడు మనశ్శాంతిగా ఉండేది. ఒకరి మనసులో ఒకరు జీవిస్తూ సంసారంలోని సరిగమల్ని సుస్వరాలతో కలిసి పాడుకున్నారు. నీవు లేని జీవితమే లేదంటూ డాబాపై వెన్నెల్లో ఆడుకుంటూ ఒకరితో ఒకరు ఎన్నెన్నో ఊసులు చెప్పుకున్నారు. తిండికి లోటున్నా ప్రేమను పుష్కలంగా పంచుకుంటూ జీవితాన్ని ఓ పూల బాటలా మలచుకున్నారు.

అలాంటి రోజులు ఈ మధ్య కాలంలో మచ్చుకైనా కనిపించటం లేదు. ఎప్పుడు చూసినా బిజీ, బిజీ. లాభాలు, నష్టాలు, మీటింగులు, అర్జంటు పనులు అంటూ ప్రతి పనిలోనూ హడావుడి. భోజనం చేసే ఆ అరగంట కూడా కంపెనీ విషయాలు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతుంటాడు. ఉదయాన్నే కోడి కూయకముందే వెళ్ళి ఏ రాత్రికో తిరిగి ఇంటికి వస్తాడు. ఆత్మీయంగా మనసు విప్పి మాట్లాడుకొని చాలాకాలమైంది. ఇద్దరూ కలిసి కూర్చుని భోజనం చేసి ఎన్నో రోజులైంది. ఉప్పులేని చారులా, చక్కెర లేని స్వీటులా సంసారం ఇంత నిస్సారంగా మారిందేమిటి? ఎంత యాంత్రికత! డబ్బుతో కొనుక్కోలేని ఆత్మీయతానురాగాలు పోగొట్టుకుని తర్వాత ఎంత డబ్బు సంపాదించి ఏమి లాభం? ఇలాంటి అభిప్రాయాలతో వాళ్ళిద్దరి మధ్య పెద్ద అగాధం ఏర్పడింది. దాన్ని పూడ్చడానికి ఆమె ఎంత ప్రయత్నించినా అతను సహకరించడం లేదు. డబ్బు, డబ్బు అంటూ పరుగులు పెడుతూ ఇంకా, ఇంకా అందరికి దూరమవుతున్నాడు. రెట్టించి అడిగితే పాత రోజులు గుర్తు చేస్తాడు. ఆ రోజులు మళ్లీ రాకూడదని నా ప్రయత్నం. సొసైటీలో ఓ స్టేటస్, గుర్తింపు రావాలంటే మనీ ఉండాలోయ్ అంటూ ఏవేవో మాయ మాటలు చెబుతూ తనను కన్విన్స్ చేయడానికి ప్రయత్నిస్తాడు. మనో ఫలకంపై మధుర స్వప్నంలా మిగిలిన గతాన్ని ఓసారి రివైండ్ చేసుకొని సంతోషంతో మనసారా వీక్షించి పిల్లలకు సింగపూర్ ట్రిప్ గురించి చెప్పాలని వాళ్ళ రూం వైపు కదిలింది.

ఆణి ముత్యాల్లాంటి స్వర్ణ, శ్వేత ఈ విషయం విని ఎగిరి గంతేశారు. అమ్మా నిజమేనా! అప నమ్మకంగా ఇద్దరూ ఒకేసారి అడిగారు. ఎందుకంటే వాళ్ల మాటల్లోనూ ఎంతో నిజం వుంది. ఎన్నోసార్లు ఇలాంటి ప్రయాణాలు




## పాయసం పద్యాలు

### ఉగ్రమూర్తి!

యోగనిద్రలో స్వామి అందుకే అరాచకం
ఎప్పుడోగాని కోపం రాదు, వస్తే భస్మం
జాగ్రత్త పడటం మంచిది ఉద్యోగ లోకం
ఉగ్ర నరసింహుడితడే! ఇదీ విషయం!

### భిన్నత్వం

మనసొకటే మనిషికి సృష్టించె బ్రహ్మ
అయితే అది ఎన్నో రీతులు ఎందుకు చెప్మా
ఒకడానందంగా ఆరగిస్తుంటే విందులు
మరొకడు వేస్తాడు నిప్పులపై చిందులు!


### జీవిత ప్రణాళిక!

ప్లానింగ్ లేపోతే శిక్ష జీవితం
అడుగు తీసి అడుగేస్తేనే ప్రభాతం
మనసు డిక్టేటరైతే, బతుకు విఘాతం
మనిషి హీరో, అయితే మరి జయగీతం!

### భ్రమ!

పదిలం, శాశ్వతం అనుకుంటారు స్థానాలు
ఎందర్ని చూడలేదేళ్ళుగా ఈ కుర్చీలు
రాముడు, కృష్ణుడు కానప్పుడు శాశ్వతాలు
మిగులుతాయా కలియుగం తెల్ల లాల్చీలు!

**- పాయసం సుబ్రహ్మణ్యమహర్షి**



## కమల్ నలదమయంతి

వరుసగా కామెడీ చిత్రాలు చేస్తున్న కమల్ ఇప్పుడు మళ్ళీ నిర్మాతగా మారుతున్నాడు. త్వరలో 'నలదమయంతి' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. 'హేరామ్' తరువాత నిర్మాతగా కమల్ తీస్తున్న చిత్రం ఇది. విశేషమేమిటంటే, ఈ చిత్రంలో కమల్ హీరోగా నటించడంలేదు. మాధవన్ హీరోగా నటించే 'నలదమయంతి' చిత్రానికి కమల్ కథ, స్క్రీన్‌ప్లే సమకూరుస్తున్నాడు.

అనుకోవడం జరిగింది. ఆఖరి నిముషంలో బిజినెస్‌లో ఏదో పని ముంచుకురావడం, తాము వెళ్ళకపోవడం జరిగింది. ఈ విషయాన్ని శ్రావ్య కూడా ఆలోచించింది. కానీ ఈసారి ఎందుకో నిజమే అని మనసుకు అనిపించింది.

మర్నాడు సింగపూర్ ఫ్లయిట్ టికెట్లు తెచ్చి శ్రావ్య చేతిలో పెట్టాడు. ఆమె ముఖం సంతోషంతో విప్పారింది. పోగొట్టుకోబోతున్న పెన్నిధి మళ్ళీ తన స్వంతమవుతుందన్న ఫీలింగ్ మనసు పొరల్లో కదలాడి గిలిగింతలు పెట్టింది.

అందరి డ్రెస్‌లు ఐరన్ చేయించి సూట్‌కేసులలో సర్దిపెట్టింది. కావాల్సినవన్నీ సర్దిపెట్టింది. కాలు గాలిన పిల్లిలా హడావుడిగా ఇల్లంతా కలియ తిరుగుతూ పని మనుషులకు పురమాయించి రకరకాల పిండివంటలు తయారు చేయించి అన్నీ సర్దింది. ప్రయాణం డేటు వచ్చింది. అందరూ సంతోషంగా బయలుదేరి వెళ్లారు.

చూడవలసిన ప్రదేశాలు అన్నీ చూశారు. ఫిఫ్టీన్ డేస్, ఫిఫ్టీన్ సెకన్సుగా మారిపోయాయి. అందరూ ఎంతో జాలీగా ఎంజాయ్ చేశారు. తిరుగు ప్రయాణమయ్యారు. క్షేమంగా ఇల్లు చేరిన ఆ కుటుంబాన్ని శ్రేయోభిలాషులు, హితులు, సన్నిహితులు, మిత్రులు సంతోషంగా రిసీవ్ చేసుకొని గ్రాండ్ పార్టీ ఏర్పాటు చేశారు. పార్టీలో ఆనంద్ అనుక్షణం తన వెంట తిరుగుతుండడం చూస్తుంటే మధురమైన పాత రోజులు గుర్తొచ్చాయి. ఆమె కోరుకుంది నిర్మలమైన మనసును కానీ ఈ మధ్య డబ్బు, డబ్బు అంటూ దాని వెంట పరుగులు తీస్తూ స్వచ్ఛమైన ప్రేమను జీవితంలోని అత్యంత విలువైన బంధాలకు దూరమవుతుంటే ఆమె తట్టుకోలేకపోతోంది. ఒక్క క్షణం కూడా మనది అని చెప్పుకోవడానికి వీల్లేకుండా ఎప్పుడూ ఏదో పని అంటూ ఆర్డర్ వేసే ఆ డబ్బుకు అంత విలువివ్వడం ఆమెకు ససేమిరా ఇష్టం లేదు. ఫిఫ్టీన్ డేస్ ఏ బిజినెస్ గొడవలు లేకుండా ప్రతి నిమిషం తమ కోసం ఖర్చు చేయడం చూస్తుంటే కోట్ల డబ్బు బీరువాలో వున్నా ఇవ్వలేని సంతోషం ఆనంద్ సాన్నిధ్యంలో కలిగింది.

ఈ విషయం అతడు ఎప్పుడు అర్థం చేసుకుంటాడో అనుకొని బాధగా నిట్టూర్చింది.

పార్టీ ముగిసింది. అందరూ థ్యాంక్స్ చెబుతూ వెళ్ళిపోతున్నారు. వాళ్లతో సరదాగా శ్రావ్య మాట్లాడుతుండడం చాటుగా గమనించిన ఆనంద్‌కు ఎంతో సంతోషంగా వుంది. శ్రావ్య మొహంలో అలాంటి సంతోషాన్ని చూడాలని కొంత కాలం నుంచి కోరుకుంటున్నాడు. ఇన్నాళ్లకు తీరింది. ఈ పదిహేను రోజుల వాళ్ల దగ్గరితనం మళ్ళీ కొత్తగా పెళ్లయిన రోజులు గుర్తు తెచ్చాయి. అన్ని విషయాలు మరిచి పసిపిల్లాడిలా శ్రావ్య ఒళ్లో పడుకుంటే జీవితంలో కోల్పోతున్నది ఏదో స్పష్టంగా అర్థమవ్వసాగింది. శ్రావ్య చెప్పేది కూడా ఆ క్షణంలో కరెక్ట్ అనిపించింది. డబ్బుతో కొనలేని విలువైన ఆప్యాయత, అనురాగాలను చేజేతులా జారవిడుకొని, మనసుకు ప్రశాంతతను దూరం చేసే అశాశ్వతమైన డబ్బుకోసం ఆగకుండా పరుగులు పెడుతూ అలసిపోతున్నానని అర్థం అయింది అతనికి. జీవించడానికి డబ్బు కావాలి కానీ జీవితమే డబ్బు కాకూడదు. ఆ డబ్బుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే అరచేతిలో వైకుంఠం చూపిస్తానని తనవైపు త్రిప్పుకొని ఓ ఆట ఆడిస్తుంది. డబ్బు చేతిలో కీలు బొమ్మగా మారి భార్య పిల్లల్ని అశ్రద్ధ చేశాననే విషయం ఆలస్యంగానైనా తెలుసుకున్నాడు ఆనంద్. బాగా డబ్బు సంపాదించి భార్యను ఓ పెద్ద బంగళాలో ఉంచి పనివాళ్ళను నియమించి సకల సంపదలు సమకూర్చాలనుకున్నాడు. కానీ బంగారు పంజరంలో బందీ అయిన ఒంటరి చిలుకలా శ్రావ్య విల విలలాడుతుందని తెలుసుకున్నాడు ఆనంద్. కోటి రూపాయల లాభంలో లేని మనశ్శాంతి భార్య చిరునవ్వులో వుందని గ్రహించాడు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆ చిరునవ్వు మాయం కాకుండా జాగ్రత్త పడాలనుకున్నాడు. ఎప్పుడూ లాభమా, నష్టమా అంటూ టెన్షన్ పడే మనసుకు ఈ ఆలోచన ఎంతో ఊరటనిచ్చింది. బిజినెస్ వ్యవహారాలు తగ్గించుకొని ఈసారి ఓ నెల రోజులైనా భార్య పిల్లలతో కలిసి విదేశాలకు వెళ్లి రావాలని స్థిర నిర్ణయం తీసుకున్న తర్వాత ఎంతో ప్రశాంతంగా అనిపించింది ఆనంద్‌కు.

